శ్రీరామబాణం
సర్వరోగ నివారిణి
ఆర్. ఎం. ఏ. ముత్తు అండ్ కో.,
8, నార్త్ మాడ వీధి, మదురై.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder : K. NAGESWARA ROW

Vol. 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 22-11-1944 No 190

విశ్వబ్రాహ్మణులకు విజ్ఞాపన
మా జాతీయార్థం పారిన వజ్రములను
మీ వూరి వ్యాపారుల వద్ద పరీక్షించి మోసపోకండి!
లేనిచో నేటికే పరీక్షించుడు.
వజ్రములు సహజమైనవి. లభించుచోటు—
టి. ఎన్. తంగవేలుపిళ్ళై & జి. కే. సుందరరాజన్.

నాఆశయాన్నిసఫలంచేయండి

అహమ్మదాబాదు ప్రజలకు గాంధిజీ సలహా

వర్తాగ్రాల పైజపాన్ రక్షణలు: కింద వున్న అంకెలు అడుగుల లోతు ఖరాల ఎత్తులను సూచిస్తవి.



కేంద్ర శాసనసభల ఎన్నికల ప్రస్తావ

సర్ సుల్తాన్ అహమ్మద్ గారి సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 20: 1945 లో కేంద్రశాసనసభ ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం ఇప్పటికయినను ఏ చర్యలు తీసుకొనదనీ, ఏ చర్యలూ తీసుకొనకపోతే, అందుకు కారణాలు ఏమిటనీ బి, డి పాండేగారు వేసిన ప్రశ్నకు ప్రచారక శాఖాసభ్యుడు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు లిఖిత పూర్వకంగా ఇలా తెలియజేశారు: "కేంద్ర శాసన సభల పంచవర్షీయ లక్షణంలో 1945 అక్టోబరు 1-వ తేదీనాడు పూర్తి కావాలి. వైస్రాయి వీటి కాలపరిమితిని తగ్గించడం వెలువడినప్పటికీ, సాధారణ ఎన్నికలకై ప్రస్తుత పరిస్థితిలో చర్యలు జరపడం అవసరమనే ప్రశ్నే లేదని తెలుపుతున్నాను"

వర్ధా, నవంబరు 20: గాంధిమహాత్ముడు గుజరాతీభాషలో అహమ్మదాబాదు ప్రజలకు ఒక లేఖవ్రాసి దానిని అహమ్మదాబాదు మునిసిపాలిటీ మాజీ అధ్యక్షుడు దా॥ హరి ప్రసాద్ దేశాయిగారి ద్వారా పంపెను. లేఖలో ఈ క్రింది విధముగా కలదు: ఈ క్రింది పనులను నెరవేర్చి అహమ్మదాబాదు ప్రజలు నాకత్యంత ప్రియమగు ఆశయమును సఫలీకృతము గావించిన యెడల నాకు మితిలేని సంతృప్తి చేకూరును. అస్పృశ్యతను నిర్మూలము గావింపవలెను. హిందువులును మహమ్మదీయులును సోదరులవలె వుండవలెను. స్త్రీలు, పురుషులు నియమనిగ్రహములో జీవించుచు గౌరవముండవలెను. ధనికులపట్ల పేదలపట్ల గల వ్యత్యాసము అదృశ్యము కావలెను. మద్యపాన వ్యసనమును, జూదమును రద్దుచేయవలెను. ప్రజలు సర్వదా ఖద్దరు ధరించుచుండవలెను. ప్రజలు శారీరక దూనతకు పవిత్రత కలిగియుండవలెను. అహమ్మదాబాదులో నెవ్వరు అన్నములేక మాడరాదు. ఈ పైవానిలో మీరు చేయగలిగినంత చేయుడు. ఇంతకంటె నేను చెప్పదగిన దేమున్నది? నా ఆశీర్వచనములు.

బ్యాంకింగ్ చట్టసవరణ బిల్లు వైచర్చ

బ్యాంకులు జాతీయపరంకావాలని ఆచార్యరంగాగారి సూచన

ఇంపీరియల్ బ్యాంకుచట్టం రద్దుకావాలని మరొకప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 20: ఆర్థికసభ్యుడు ప్రతిపాదించిన బ్యాంకింగ్ కంపెనీల చట్ట సవరణ బిల్లుపై ప్రజాభిప్రాయం సమిత్తు పంపడానికి కేంద్రశాసనసభ ఈరోజు ఆమోదించింది.

ఈ సవరణబిల్లుపై జరిగిన చర్చలో ఆర్థికసభ్యుడు ప్రసంగిస్తూ బ్యాంకింగ్ కంపెనీల నిర్మాణం విషయంలో ప్రభుత్వం సమగ్రమైన శాసనాన్ని తయారుచేయడానికి ప్రభుత్వం ఇప్పటికరలు ఏవిధంగా కృషిచేసి దీ పింపోవడంలోకనుచేశాడు. బ్యాంకులలో డబ్బువాచుపనే డిపాజిటర్లకు తగినరక్షణ ఇవ్వడానికీ, బ్యాంకింగు సంస్థల అభివృద్ధికీ ఈ బిల్లు ఉద్దేశింపబడినదనీ మాత్రం ఇతమ తెలియజేశాడు.

"ఇంపీరియల్ బ్యాంకు ప్రత్యేకసౌకర్యాలు పోవాలి"

ఈ బిల్లుపై వ్యాఖ్యానిస్తూ టి. టి. కృష్ణమాచారిగారు, ఇంపీరియల్ బ్యాంకు ప్రభుత్వానికి ప్రధానబ్యాంకుగా వున్నందువల్ల, ఇప్పటికీ ప్రత్యేకసౌకర్యాలను పొందుకున్నదనీ, ఈ సౌకర్యాలను ఇకనైనా కట్టిపెట్టడం అవసరమనీ తెలియజేశారు. ఇంపీరియల్ బ్యాంకు గవర్నరు ప్రభుత్వంద్వారా ప్రభుత్వానికి ఇచ్చిన వడ్డీ 16 లక్షల రూపాయల కమీషను పొందినదనీ, ఆ బ్యాంకుకు ఏ ఇతర వ్యాపారంలోనూ ఇంతలాభం రాలేదనీ, ఈ కమీషను మొత్తాన్ని ప్రభుత్వం ఇతర జాయింట్ స్టాకు బ్యాంకులకు ముట్టేటట్లు చేయడం అవసరమనీ కూడా కృష్ణమాచారిగారు అన్నారు;

ఇంపీరియల్ బ్యాంకు చట్టాన్ని రద్దుచేసి, ఆ బ్యాంకుకు కూడా ప్రస్తుత బిల్లును వర్తింపజేయాలని ప్రతిపాదించారు. ఇతర బ్యాంకులపై రిజర్వుబ్యాంకుకు కంట్రోల్ అధికారం ఇచ్చే సవరణ మంచిదేనని, బ్యాంకింగ్ సమస్యలైన పద్ధతులలో జరిగేటట్లు చూడడానికి బ్యాంకింగ్ సూపర్వైజరుని నియమించడం అవసరమనీ కూడా కృష్ణమాచారిగారు సూచించారు.

"ఉదారవైఖరి కావాలి"

పరిశ్రమల సహాయబ్యాంకులు, వ్యవసాయ సహాయబ్యాంకులు, వాణిజ్య సహ

(4-వ పేజీ చూడుడు)

1944 సంవత్సరపు బ్రహ్మాండమైన
వినోదమయ చిత్రము
మనోరమ
(చంద్రా అట్ట ప్రొడక్షన్సు)
దిగువ కేంద్రములలో
విడుదలకై నిరీక్షింపుడు
21—11—1944 తేదీన
శ్రీ మినర్వా టాకీస్ — కాకినాడ.
25—11—1944 తేదీన
శ్రీ సరస్వతీ పిక్చర్ పాలెసు — బెజవాడ.
నటించినది:
లీలాచిట్నిస్, ఈశ్వర్‌లాల్, ఛార్లీ, ముబారక్
మొదలైనవారు
ప్రొడ్యూసరు: జయంత్ దేశాయ్
గుడ్‌విన్ పిక్చర్సు కార్పరేషన్‌వారి రిలీజు.

చైనామంత్రివర్గంలో మార్పులు

యుద్ధ, ఆర్థికశాఖలకు ఇద్దరు కొత్తమంత్రుల నియామకం

కమ్యూనిస్టుపార్టీతో ఐకమత్యానికి ఇదిప్రాతిపదికకాగలదా?

జనరల్ చాంగ్‌కైషేక్ రాజకీయ చాతుర్యానికి నిదర్శనం

చుంకింగు, నవంబరు 20: చైనా మంత్రివర్గంలో కొన్ని మార్పులు గావింపబడినవని నేను అధికార ప్రకటన వెలువడినది. 1930 వ సంవత్సరంనుండి చైనాసేనల ప్రధానాధికారిగను, యుద్ధశాఖమంత్రిగనున్న జెనరలు హోయింగుగారి స్థానంలో సాల్వీచారంగంలోని చైనా సైనికదళపు నాయకుడుగ యుండిన జెనరలు చెగ్‌ఛంగుగారు నియమింపబడిరి.

ప్రస్తుతం ఆర్థికశాఖ? మంత్రిగనున్న హెచ్. హెచ్. కుంగ్‌గారి స్థానంలో ఇంతవరకు ఆర్థికశాఖ సహాయమంత్రిగ నుండిన ఒకేయుగారు నియమింపబడిరి. మరి 6 మంత్రుల స్థానములందు మార్పులు గావింపబడినవి.

చాంగ్‌కైషేక్‌గారి రాజనీతి

చైనా మంత్రివర్గమున గావింపబడిన మార్పులు చాంగ్‌కైషేక్‌గారి రాజతంత్రకౌశలమునకు నిదర్శనముగ నున్నవని చెప్పవచ్చును. ఈ నూతన మంత్రివర్గము పాతవర్గముకన్న ఎక్కువ ఉదారభావము గలవారితో నిండియున్నది. ఈ అంతర్యామక ములలో యుద్ధశాఖ ఆర్థికశాఖ మంత్రులు మార్పు ప్రత్యేకంగ గమనింపవలసిన విషయము. పాత యుద్ధశాఖామంత్రి జెనరలు హోయింగు చింగుగారు ఆర్థికశాఖమంత్రి హెచ్. హెచ్. కుంగుగారు కొమింగుటాంగు పక్షంలో అతివాదవర్గపు నాయకులుగ నున్నారు. వీరి విధానాలు చైనా ఐక్యతకు ప్రతిబంధకముగ నున్నవని కొంతకాలమునుండి చైనాకార్గాల యందేగాక విదేశవర్గాలయందుకూడ నమ్మకము అధికముగ వ్యాపించుచుండెను. జెనరల్ స్టిల్వెలుగారి రాజీనామా సందర్భమున ఇట్టి నమ్మకములు మరింత అధికమైనవి. ఉద్యోగ బాధ్యతల నిర్వహణా విషయమునపీఠవుపు శక్తిసామర్థ్యములు నెప్పుడును శంకించుట లేదుగాని దేశపు రాజకీయములలో సౌమ్యవాతావరణం కలగజేయుటకై చాంగ్‌కైషేక్‌గారి మార్పులు గావించిరని ఊహింపబడుచున్నది.

ఈ మార్పుల ఫలితంగ కమ్యూనిస్టు పక్షమునకు కమ్యూనిస్టు పక్షమునకు ఐక్యత కుదురునా అను ప్రశ్నకు ఇప్పుడే జవాబు చెప్పవచ్చు లేదు. కాని నూతన యుద్ధశాఖామంత్రికిని చుంకింగులో కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధిగనున్న చౌఎన్‌లేగారికి దీర్ఘకాలమునుండి స్నేహసంబంధము లుండెనను విషయము ఈ సందర్భములో గమనింప తగినది.

జయప్రకాశ నారాయణకేసు

వాదంచేయుటకు బ్రిటిష్ బారిస్టరు

లండను, నవంబరు 20: భారతదేశములో సెన్సెషనల్ కేసుగ పరిణమించిన జయప్రకాశ్ నారాయణ్‌గారి పక్షమున వాదింప నొక ఆంగ్ల న్యాయవాదిని భారతదేశము పంపబ్రిటనందలి భారతసంఘముల ఫెడరేషనువారు నిశ్చయించిరి.

టిరాన విముక్తి

లండను, నవంబరు 21: అల్బేనియా ప్రధాన నగరం టిరాన విముక్తి చేయబడినదని జెనరలు టిటోగారి ప్రధాన సైనిక కేంద్రమునుండి ఒక క్రమకటనగావించబడినది 1939 సంవత్సరం ఈస్టరు శుక్రవారం రోజున ఇటలీ సేనలు ఈ నగరాన్ని ఆక్రమించుకొనినది.

బుడాపెస్టుకుప్రమాదం

మాస్కో, నవంబరు 20: బుడాపెస్టు యీశాన్యంలో జర్మకీ ప్రతిఘటన ఎక్కువగానుండే మాట్యాస్, ఎగెర్ అనే రెండు ముఖ్య కేంద్రాలమీదికి రష్యన్ బలాలు దబ్బతీస్తూ చుట్టుముట్టుచున్నవి. ఈ రెండు స్థలాలు సోవియట్ల ఫిరంగికాల్పు దూరంలో నున్నయి. ఈ ప్రాంతంలో జర్మను సైనిక ప్రధాన కేంద్రంగానుండిన ఎగెర్ పై కక్షతైరవ్యూహం జరుగుచున్నది. ఎగెర్ ఆగ్నేయ నైరతి దిశలందు హోరాహోరి యుద్ధం సాగుతోంది.

బుడాపెస్టు పోస్కాలుకు రైల్వే మీదుగా మార్షల్ మలినోవిస్కీ సేనలు జరుపుచున్న దాడులు ఫలితంగా బుడాపెస్టుకుగాను మూడు వారాలనుండి జరుపుతున్న యుద్ధం తొందరలో అంతం కావచ్చునని గత 24 గంటలలో ఆశ యెక్కువైనది. జర్మనులు హంగేరియనులు బాల్కనుల యుద్ధములో రష్యనులు ఎన్నడు కనినిని ఉగ్రంతో బుడాపెస్టు పొలిమేరలను రక్షించుకొంటున్నారు. ఇక్కడి వాయవ్యాన్న సాగుతూఉన్న రష్యన్ పురోగమనంవల్ల తిన్నగా బుడాపెస్టు పార్శ్వానికి ముప్పు హెచ్చుతోంది. హట్వాన్ ఎగెర్ అనేస్థలాలలు రష్యనల స్వాధీనంకాగానే బుడాపెస్టుమీదికి సరాసరి దాడిజరుగవచ్చు.

రైన్‌నదిని మిత్రసేన చేరింది

బెల్పోర్టులో ప్రెంచిసేనల ప్రవేశం

లండను, నవంబరు 20: ఫ్రెంచి కవ్వీ బలాలు బెల్పోర్టు పందుకుండా దాడి సాగిస్తూ రైన్‌నదిని చేరినయి. రెండవ ఫ్రెంచిమోటారు డివిజను సైనికులు పంచుడివిజను సైనికులు యీదినం ఉదయము 8-30 గం. తీవ్రపోరాటం జరిగిన మీదట బెల్పోర్టులోకి చొరబడి, పశ్చిమ దిశనుండి బెల్పోర్టుకు పోయే మార్గాలగుండా బెల్పోర్టుకోట యింకోగ్రామం ఫ్రెంచి మెట్టసేనలు కబళించుకొన్నయి. ఫ్రెంచి టాంకులు మోటారుదళాలు నిన్న సాయంత్రానికి రైన్‌నదిని చేరినట్లే.

స్విస్‌సరిహద్దు చేరిక

ఆల్సేస్‌లో ప్రవేశించి, ముందుకు సాగుచున్న ఫ్రెంచి సైనికులు స్విస్ సరిహద్దులో గల న్యాబ్‌లిన్, హెగెన్ పిలు

2-వ పేజీ చూడుడు

హిట్లర్ టోకియోలో

లండన్, నవంబరు 21: హిట్లరు ఇప్పుడు టోకియోలో ఉన్నాడనీ, తూర్పు తట్టునుంచి రష్యామీద దాడిచేయడానికి అవకాశంగా యూరోపియుద్ధంలో పాల్గొనవలసిందిగా జపానును ఒప్పించటానికి వెళ్లినట్టూనీ మిత్రకేణులకి వచ్చిచేరిన ఒక డచ్ స్త్రీ చెపుతున్నదని నేటి న్యూస్ క్రానికల్ పత్రిక ప్రచురిస్తోంది.

(యు. ప్రె. ఇం.)

కాంగ్రెసు కార్యసంఘ సభ్యుల ఆరోగ్యం

అసెంబ్లీలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, నవంబరు 21: నేటిదినం భారత అసెంబ్లీలో కాంగ్రెసు కార్యసంఘసభ్యుల ఆరోగ్యం గూర్చి లహిరిచౌదరిగారడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా హోంమెంబరుగారిట్లు చెప్పిరి:

కాంగ్రెసు కార్యసంఘసభ్యుడు డా॥ పి. పి. ఘోష్‌గారికి జరుపబడిన వైద్య చికిత్స వివరములు తెలుపు రిపోర్టు సభ్యులకు ప్రత్యేకంగ ఇవ్వబడినది. కడచిన మే నెలలో వారికి గర్భకోశమునకు సంబంధించిన జాడ్యం ఏర్పడియుండెను. దానికి తగు చికిత్స జరుపబడెను. వారిస్వకు ఆరోగ్యంగ వున్నారు. నిర్బంధంలో వారి కొసగబడిన వైద్యసహాయాన్ని ప్రశంసిస్తు వారు వ్రాసియున్నారు. చికిత్స విషయమై వారెట్టి కంప్లెయింటు చేయలేదు.

మరొక కాంగ్రెసు కార్యసంఘ సభ్యులగు ఆచార్య నరేంద్రదేవుగారికి ఇటీవల ఉబ్బసము రొమ్ముపడిశకువల్ల కొంత బాధకలిగినది. కాని చికిత్స అనంతరం అనగా 1944 జూన్‌నుండి వారి కట్టి జబ్బులేకున్నది. వీరిరువురకు వైద్యనిపుణుల సహాయం ఇవ్వబడినది. తమ కిష్టమువచ్చిన వైద్యుల ద్వారా చికిత్సపొందు సౌకర్యం కూడ వారికి కలుగజేయబడింది.

ఈ విధంగ వైద్యపరీక్ష చికిత్స జరుపుతూ వుండడం కష్టంతో కూడిన పనికనక కాంగ్రెసు కార్యసంఘ సభ్యులను ప్రభుత్వంవారు విడుదల చేయదురా అని పి. సి. జోషిగారు ప్రశ్నింప ఈ పని తమ కంత కష్టంతో కూడినది కాదని హోం మెంబరుగారు చెప్పిరి.

డిటెన్యూల కష్టాలు

మదరాసు, నవంబరు 21: చన్నరాష్ట్రంలో యింకను సుమారు 280 రాజకీయ నిర్బంధితులు జైళ్లలో నున్నారని తెలియుచున్నది.

అదికరకు అమరావతి జైలులో నుండిన మదరాసు ఖయిదీలు వేలూరునకు మార్చబడిరి. అమరావతి జైలులు సదుపాయాలకు, వేలూరుజైలు సదుపాయాలకు వ్యత్యాసం గలదు. అమరావతి ప్రతి ఒకరికి భోజనం ఖర్చు 2-4-0 యిస్తుండగ వేలూరులో 1-4-0 మాత్రమే. బట్టలకు అనట సాలీనా రూ 80 యిస్తే యిక్కడ రూ 60 నెలకక్కడ నాలుగు ఉత్తరాలు రాస్తే యిక్కడ రెండేరాయాలి అనట నెలకు రెండుసబ్సిడీస్తే యిక్కడ ఒకటే అనట జైలు ప్రాకారంలో షికారు తిరగనిచ్చేవారు వేలూరులో అదీ లేదు. రాజకీయ నిర్బంధితుల సౌకర్యాల గూర్చి ఇంతకూ ప్రభుత్వంవారు నిర్ణయించిన నిబంధనలనే అయినా మన్నారాష్ట్రంలో ఒకలాగు, వెన్నాగాష్ట్రంలో యింకోలాగు అమలుజరపబడుచున్నవి.

మాంగ్షీపునరాక్రమణ

భామోలో మిత్ర ప్రవేశం

క్యాండీ, నవంబరు 20: ఈశాన్య బర్మాలో చైనాసేనలు చుట్టుముట్టియున్న జపానువారి శిబిరమగు భామోపై మిత్ర విమానాలు నిన్న కడు ఉగ్రతతో దాడిచేశాయి. ఆ తీవ్రమైన విమానదాడి అనంతరం చైనాసేనలు ఆ పట్టణంలో ప్రవేశింపగల్గి బిరావతి నెలాతిమినదీతీరాన్ని యిండ్లు పట్టుకొన్నవి.

బర్మాలోయలో మాంగ్షీ అను పట్టణాన్ని చైనావారు తిరిగి ఆక్రమించుకొన్నారని చైనా సెంట్రల్ వార్తా సంఘం తెలుపుచున్నది (అ. ప్రె)

కస్టమ్స్ అధికార్ల చర్యలు

బొలివియా విప్లవకారులకు మరణదండన

లపాజ్, నవంబరు 20: దక్షిణ అమెరికాలోని బొలివియాలో విప్లవం సాగించిన పక్షపు నాయకులు నలుగురికి మరణదండన విధింపబడెననియు, వారు ఉరితీయబడిరనియు ప్రకటింపబడినది. విప్లవోద్యమ ప్రధాన నాయకుడు కలనలు మెలిటను బ్రిటోగారు బహుశలోని సెంట్రలు బ్యాంకికి వెళ్లి అచ్చటి అధికారులను నిర్బంధించి 18 వేల పౌనులు తీసికొని దేశమునుండి పారిపోయిరని తెలియుచున్నది

న్యూఢిల్లీ, నవంబరు 20: ధనుష్కోడి వద్ద కస్టమ్స్ అధికారులు ప్రయాణికుల గడ్డలన్నిటిని పూర్తిగా విప్పించివేసి పరిశీలిస్తున్నారని గోవిందు దేశముఖ్‌గారు ప్రతిపాదించిన విరామ తీర్మానాన్ని కేంద్రశాసనసభ అధ్యక్షుడు తోసివేశాడు.

తనకు ఈ విషయమై పత్రికలలోపడిన వార్తలుతప్ప ఏ ఇతర వర్తమానమూ రాలేదు ఆర్థికసభ్యుడు అన్నాడు. ధనుష్కోడిలోని కస్టమ్స్‌శాఖ అధికారులు సింహళ ద్వీప ప్రజలపట్ల పక్షపాత బుద్ధిని చూపుతున్నారని ఒక వ్యాసంలో తాను చూశాడట.

కస్టమ్స్ అధికారులు మనుష్యుల వంటిపై ఏమున్నను కూడా పరీక్షించడానికి అధికారంవున్నదనీ, బంగారం, మొదలైన నగలు దొంగతనంగా రాకుండా చూడడమే ఇందులోని ఉద్దేశమనీ, ఐతే ప్రయాణికులను పరీక్షించడం బహిరంగ స్థలాల్లో జరుగుకున్నదో లేదో తనకు తెలియదనీ ఆర్థికసభ్యుడు అన్నాడు. "బహిరంగంగానే అధికారులు పరీక్షిస్తున్నారు. అదే చేస్తున్న ఫిర్యాదు." అని సభ్యులలో కేక.

శ్రీ ప్రకాశ: "కస్టమ్సు అధికారులు ఈ విషయమై తగినంత జాగ్రత్తగానే (ప్రయాణికులను ఆ పాదపుస్తకం పరిశీలించినట్లు) పరిశీలిస్తారు." (సభలో నవ్వు)

రెక్కల బాంబులు

లండను, నవంబరు 20: నిన్న రాత్రి పలువా జర్మనులు దక్షిణ ఇంగ్లండుపై రెక్కల బాంబులు ప్రయోగించారు. అవి మూల్యోస్తా దమిపి చగా సముద్రంలో కూల్చివేయబడినవి.

పోర్టువైటు దిశగా పురోగమనం

కెన్నెడీ అగ్రపుయుద్ధంలో పాల్గొనిన 5 వ డివిజను భారతసైనికులు పోర్టువైటువైపు పురోగమనం సాగిస్తున్నారు.



మద్రాసు రేసులు

ఆటం మీటింగు

యొదటి రోజు

22—11—44 బుధవారం

టోట్ బెటింగు

1-వ టోట్ — రు. 10/-

2-వ టోట్ — రు. 2-8-0

ప్రకటన

నా అభిమాన పుత్రుడు మహంతి అప్పలస్వామి అని పిలువబడే విజయనగరము తాలూకా బొడ్డవలసగ్రామ కాపురస్తుడు కూన అప్పన్న కుమారుడు సుమారు 20 సంవత్సరముల వయస్సుగలవాడు నా చెప్పుచేతలలో నుండక వేరుగా యుంటూ యున్నాడు. అతనికి నా ఆస్తిలో ఎట్టి హక్కున్నూ లేదు. అతను చేసేఋణములకు నాకు ఎట్టి జవాబుదారీ లేదు.

మహంతి బాలయ్య,

పుల్లితోట, రాజమండ్రి, 18-11-1944.

కావలెను

భార్యగతించిన ఒక బ్రాహ్మణ పింఛనుదారునకు యింటిని నిర్వహించుటకు 25 సం॥లు గాని అంతకు తక్కువగాని వయసుగల బ్రాహ్మణస్త్రీగాని, లేదా యెట్టి దాదరబందీలు లేని వితంతువుగాని కావలెను. వివాహవిషయము ఆలోచింపబడును. వివరములకు:— "పంత్" బాక్సు నెం. 1391 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

బ్రిటానియా డైమండ్ కంపెని

రంగూన్ కమలములు తయారుచేయువారు

తిరుచినాపల్లి.

ధరలు జాబితా ఉచితం.

పోరు వర్తకులకు ధారాళమైన కమీషన్.

FREE

CALENDAR 1945

With illustrated catalogue of Imperial New Gold and its ornaments is given away absolutely FREE. A sample set comprising of 4 pairs Bangles, 1 pair Ear ring, 1 locket and 2 finger ring is also offered to interested persons who apply before the concession is withdrawn.

IMPERIAL COMMERCIAL CO., Jullundur City.

10 (2-56)

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"నివలైన్ హైరాయిలు" (రిజిష్టర్డు)

వెంట్రుకలు యెంతనెరసినా సరే, అమాంతరంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును. ఇది 10 నంగరములకు పైగా డాక్టర్లనే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగువేయడం మాని వెయ్యండి. నేటినుంచే నివలైన్ వాడడం ప్రారంభించండి. పెద్ద సీసా రు 3-4/-లు, చిన్నసీసా రు 2/- మూడుసీసాలు గంటి పోస్టేజి ఉచితం.

ఏజంట్లు:—అప్పా అండ్ కో,

286, కైనాబజారురోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు:—సి. జె. సేత్, 2, బందరు





గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర శు॥ సప్తమి 1944 నవంబరు 22 బుధవారం

బు॥ సూ॥ 12 31 గ్రహ ప 11-23 వర్జ్యం ప 8-11 మొ 4 42 రు.

శు॥ అష్టమి నవంబరు 23 గురువారం

బు॥ అ॥ 10 25 గ్రహ ప 10-10 వర్జ్యం ప 4 56 మొ 6-26 రు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర శు॥ సప్తమి

బుధవారము

సాంఘికసమస్యా పరిష్కారం

భారత సాంఘిక సమస్యను పునఃపరిశీలనచేసి, భారతీయులలో ఐకమత్యం నెలకొల్పేటందుకై నిష్పక్షనాయక మహాసభ వారు ఒక సంఘాన్ని నియమించబోతున్నారు. దేశంలో వుండే వివిధ పక్షనాయకులతోనూ ఈ సంఘంవారు సంప్రదిస్తారు. రాజకీయ దృష్టితోనూ, శాసన దృష్ట్యాసూసాంఘిక, అల్పసంఖ్యాక సమస్యను కొత్తగా పరిశీలించి, ఏ రీతిన పరిష్కారమార్గాన్ని సూచిస్తారు. ఈ పరిష్కారం వివిధ పక్షములవారిచేత ఒప్పించటానికి చేయదగిన ప్రయత్నం యావత్తు ఈ సంఘంవారు చేస్తారు. ఈ పరిష్కారాన్ని దేశంలో అన్నిపక్షాలవారు ఆమోదించిం తరువాత అఖిలపక్ష మహాసభగాని, జాతీయ కన్వెన్షనుగాని సమావేశపరిచి, రాజకీయసమస్యా పరిష్కారానికి పూనుకోవచ్చు. మితవాదనాయకులలో అగ్రగణ్యులైన సర్ తేజబహదూర్ సప్రూగారి కార్యకలాపం నెరవేర్చటానికి నడుంకట్టారు.

భారత జాతీయ నాయకులలో ఐకమత్యావసరాన్ని గుర్తించని వారులేరు. ఏ వెలకైనా ఐకమత్యం స్థాపించటం అత్యవసరమని భావించడంచేతనే తనకు తానై గాంధీ మహాత్ముడు ముస్లింలీగునాయకుడగు జిన్నాగారి తుదు తట్టి హిందూమహమ్మదీయులకు సమాధానం కుదర్చేటందుకు విశ్వప్రయత్నంచేశాడు కాని, జిన్నాగారు 'తాపట్టినకుందేటికి మూడే కాళ్లని పట్టుబట్టడంచేత, గాంధీజీ ప్రయత్నం ఫలించలేదు. దేశంలో కెల్లా ప్రధాన రాజకీయ పక్షం కాంగ్రెసు అట్టి కాంగ్రెసుకు నాయకుడైన గాంధీమహాత్ముడే విధులుడైనప్పుడు ఒక పార్టీగాని, అనుచరులు గాని లేని ఈ నిష్పక్షనాయకులు సాంఘిక సామరస్యాన్ని సాధించగలుగుతారా అని సహజంగా ప్రతివారికీ సందేహం కలగవచ్చు. కాని, ఏనాటికైనా విరోధసంఘాలు మధ్య సమాధానం ఏర్పడటం అవసరమని గుర్తించినప్పుడు, దానిని సాధించేటందుకు ఎంత రన్నిమాలైనా ప్రయత్నించవలసిందే. అందుచేతనే గాంధీ-జిన్నా సంప్రదింపులు ముగిసిన పిమ్మట గాంధీమహాత్ముడు కూడా తన రాజీప్రయత్నాలు తాత్కాలికంగా ఆపివేయబడినవని అన్నాడు. అదే కారణంచేత, గాంధీజీ సర్ సప్రూ ప్రయత్నాన్ని నిరుపయోగస్సుతో ఆశీర్వదించి, నిర్వర్తించాలా సహకారం చేయటానికి సమ్మతించాడు.

కాంగ్రెసు ప్రధాన రాజకీయ పక్షమన్నమాటలు నిర్వివాదమైనప్పటికీ, సాంఘిక, రాజకీయ విషయాల్లో కాంగ్రెసు కొన్ని స్థిరమైన సంకల్పాలు, విశ్వాసాలు, విధానాలు కలిగివుండటంచేత, ఎంత న్యాయంగా ప్రవర్తించినా ఎదటివారికి కొంతకు కొంత సందేహం వుండవచ్చు. నిష్పక్షనాయకులు అట్టి అభిమానాన్ని గాని, పక్షపాతాన్నిగాని అంటగట్టటానికి వీలుండదు. అంతేగాక నిష్పక్షనాయక సభవారు నియమించే సంఘంలో కాంగ్రెసుకు గాని, ముస్లింలీగుకుగాని, హిందూమహాసభకు గాని చెందని వారినీ, సంధిమైన రాజకీయ సిద్ధాంతానికి అతీతులలో కట్టుబడనట్టి వారిని మాత్రమే సభ్యులుగా ఏర్పాటు చేయవలసిందని గాంధీజీ చేసిన సూచనను సప్రూగారు అంగీకరించారు. ఇందువల్ల ముస్లింలీగే గాదు, ఇతర అల్పసంఖ్యాక సంఘాలేగాదు, ఇతర దేశాలవారెవ్వరుగూడా వేలెత్తి చూపటానికి అవకాశం వుండదు. సాంఘిక, మైనారిటీ సమస్య లెక్క భారత దేశంలో మాత్రమే ఉదయించలేదు. ప్రపంచ మంతటా, అన్ని దేశాలలోనూ ఈ సమస్యలు అంతోయింతో లేకపోలేదు. ఈ సమస్యా పరిష్కారానికి సర్వజన శ్రేయోధార్యమైన, సార్వత్రిక సూత్రాలూ, సంప్రదాయాలూ కొన్ని ఏర్పడివున్నవి. ఈ సిద్ధాంతాలకూ, సంప్రదాయాలకూ భారత సాంఘిక వాంఛితాలు అనుగుణమైనవో కావో ఈ సంఘ సభ్యులు నిర్ణయించవచ్చు. న్యాయమైనట్టీ, సహేతుకమైనట్టీ పరిష్కారమార్గాన్ని అన్ని పక్షములవారికీ వీరు సూచించవచ్చు. అప్పటికికూడా, తమ పట్టు వీడనివారెవరైనా వున్నట్టయితే, వారి మూర్ఖం ప్రపంచానికి మరింత వెల్లడి కాకమానదు. ఈ సంఘనియామకంవల్ల సాంఘిక సమస్యా పరిష్కారం జరిగినా, జరగకపోయినా, ఈ ప్రయోజనమైనా సిద్ధిస్తుందని నమ్మవచ్చు.

ప్రతిష్టంభనా నివారణకు ప్రభుత్వంవారు స్వయంగా చింతాకంత ప్రయత్నం చేయకపోయినప్పటికీ, ప్రజానాయకులు చేసే ప్రయత్నాలకైనా వీరు సాయపడతారా? భారత సమస్యాపరిష్కారం భారతప్రజల ప్రమేయమేననీ, అట్టి ప్రయత్నానికి తా మెల్లప్పుడూ సుముఖులమేననీ బ్రిటిషురాజ్యాంగ వేత్తలు అనేకమారులు ఇదివరలో ప్రకటించారు. ఈ ప్రకటనలు ఏ మాత్రం సద్భావంతోనైనా చేయబడినట్టయితే, సర్ సప్రూగారు తెల్పినట్టు ప్రభుత్వంవారు వెంటనే కాంగ్రెసు నాయకులను నిర్బంధాల లోనుంచి విడిపించి, సమాధానానికి అనుకూల వాతావరణం కల్గించాలి.

గ్రామస్థుల అభివృద్ధికై క్రొత్త సంస్థ

ప్రొ॥ రంగాగారు అధ్యక్షులు

న్యూఢిల్లీ, నవంబరు 20: గ్రామప్రజల సేవాభావములను ప్రోత్సహించి పరిపుష్టి చేయుటకు "భారత గ్రామీణుల సంఘము" అను పేర నొక సంస్థ నేర్పడుచున్నది. దీనికి ప్రొ॥ ఎన్. జి. రంగాగారు అధ్యక్షులు. అజ్జుల్ కలాం ఖాన్, జాన్సన్ ఇమామ్‌గారలు ఉపాధ్యక్షులు, జి. వి. దేశముఖ్, పద్మా మంగళసింగుగారలు సంయుక్త కార్యదర్శులు, సి. ఎల్. పరేఖ్‌గారు కోశాధ్యక్షులు కార్యవర్గ, ఈ సంస్థ ప్రధాన కార్యాలయము ఢిల్లీలోనే ఉండును. ఇతర కార్యాలయములు మన్నూ కొనబడగలవు. సంఘ సర్వసభ్య సమావేశము ఢిల్లీలో 1945 మే॥ 9 వ తేదీకి జరుగును జాబితా. అ. ప్రె.

గ్రామ శిల్పకులకు విద్యుచ్ఛక్తి సప్లయి

కేంద్ర ప్రభుత్వ ఇరిగేషను సలహాదారుని సూచన

న్యూఢిల్లీ, నవంబరు 21: కేంద్ర ప్రభుత్వ ఇరిగేషను సలహాదారుడైన సర్ ఎలియస్ లాలు గారు పత్రికా ప్రతినిధులతో సంభాషించుచు ఇరిగేషను విషయమై తమ క్రింది సూచనలు గావించిరి. అయితే ఆ సూచనలు తన వ్యక్తిగతమైనవే గాని ప్రభుత్వ అంగీకారము బడసినవి గావని చెప్పిరి.

తన సూచన గ్రామాలయందుగల అని పల్లించిరి. స్వాభావిక నీటి వనరులేని ప్రదేశములను, నదీజలమును, పంపులద్వారా తోడి సాగుచేయుటలేనా, దానికి గాను ఆ నదీజలములోనే విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవలెననీ కాబట్టి తమ సూచనకు, విద్యుచ్ఛక్తి, నీరు, రెండు ప్రాతిపదికలని అయన తెలిపెను. తాను చెప్పినట్లుగా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి, నీరు తోడే పంపుల ఉపయోగార్థమే కాక గ్రామములకు చౌకగా విద్యుచ్ఛక్తిని సరఫరాచేయుటకు కూడ వీలుండునని చెప్పిరి. దేశములోని గ్రామములను గ్రామపరిశ్రమలను విద్యుచ్ఛక్తిని సప్లయిచేయవలెనన్న పై విధముగా చౌక సాధ్యము కాదు. మరొకవిధముగా చౌకగా విద్యుచ్ఛక్తి రాదు. అలా రానందువల్లనే గ్రామపరిశ్రమలు నష్టపుతూరు అవసరమైనంత విద్యుచ్ఛక్తిని తీసికొని, చౌకగా సరుకులు తయారు చేయగలుగు పోవుచున్నారు. గ్రామ పరిశ్రమలు రోజుకు 5, 6 గంటలకన్న పని చేయవు. కాని విద్యుచ్ఛక్తి నీరు తోడే పంపులు, ట్యూబు వెల్సు (గుయిత్తాష్టియులో ఉన్నటువంటివి) దాదాపు రోజులా పనిచేస్తూ ఉండును. అందువల్ల ఈ స్కీములు అవసరమైన గట్టిశక్తిని ఇవ్వగలవు. భారతదేశమునకు పెద్దవిస్తీర్ణ పథకపు స్కీములను నిర్మించి నట్లయితే, యీనాటికి అణాకన్న ఎప్పుడూ ఎక్కువ చార్జీ లేకుండగ విద్యుచ్ఛక్తిని గ్రామీణులందరికి సరఫరా చేయవచ్చును. ఈ విధముగా పంజాబులో ఒక స్కీమును అమలుజరుపుచున్నారని సర్ విలియమ్‌గారు తెలియజేసిరి. ఆ రాష్ట్రములో నీటిపుంపులలో ఉండే ప్రదేశాలు ఎక్కువనీ, దానినితోలగించకపోయిన కొన్నిలక్షల ఎకరములు సాగుకు లేకుండపోవునని, కాబట్టి అలా చేసిన నీరును తిరిగి నదిలోకి పంపుచేయవలెననీ, అప్పుడు నదికి దిగువ ప్రాంతములోని పొలములను కూడా సాగుచేయుటకు వీలుండునని రిరి. పంపు చేయుటకు అవసరమైన విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయుటకు జేలము కాలువ ఎగువనున్న జలపాతమును ఉపయోగించదలపెట్టినట్టి. తాను సూచించిన విధానమును దేశములటా అమలుజరిపిన, విద్యుచ్ఛక్తిద్వారా రాష్ట్రాదాయములు పోయి, అదివరకు విద్యుచ్ఛక్తి సమాన్యముగా ఏర్పడవచ్చును.

అధిక ఆహారోత్పత్తి

కొత్తఇరిగేషను స్కీములు

న్యూఢిల్లీ, నవంబరు 20: అధికాహారోత్పత్తి కార్యక్రమము గనుపరించి తలపెట్టిన ఇరిగేషను స్కీముల ఫలితముగా 8లక్షల ఎకరములు అదనముగా సాగుబడిలోకి వచ్చెనని ఇక్కడ అంచనా వేయబడినది. కేంద్రప్రభుత్వ సహాయముతో ఇప్పుడు నిర్మాణమవుచున్న స్కీములన్నిటి కలిపితే 72 వేల ఎకరములు సాగుబడికి వచ్చునని యూ, మరుగు నిర్మింపదలపెట్టిన స్కీముల ప్రకారము మరి 12 లక్షల 34 వేల ఎకరములు సాగునకు వచ్చునని అనుకొనుచున్నారు. ఈ స్కీములకు రు 568/- లక్షలు వ్యయమవుతుందనియు ఈ మొత్తములో కేంద్రప్రభుత్వము ఇదివరకే రు 44/- లక్షలు ఇచ్చియుండెనని. దాని వల్ల 4 లక్షల టన్నుల అదనపు ధాన్యము వచ్చునని అంచనా వేయుచున్నారు;

రాష్ట్రప్రభుత్వములు తమకు తామై కొన్ని స్కీములు అమలుజరుపుచున్నారు. వాటికి రు 311/- లక్షలు ఖర్చవుతుంది. వాటి ద్వారా 20 లక్షల ఎకరముల భూమి సాగు అయి 4 లక్షల టన్నులపైగా అదనపు ధాన్యము ఎక్కువ పండునని అనుకొనుచున్నారు. ఈ స్కీములలో అనేకము 1945 మే॥ నికి పూర్తి అవుతుని అనుకొనుచున్నారు.

ఇటలీలో పెయుంబాదిశగా మిత్రదాడి

లండన్, నవంబరు 20: అమెరికనేతర మిత్రదళాలు ఇటలీలో మరికొన్ని శత్రుస్థావరములను భగ్నమొనర్చి ఫిరంజాబ్రిడ్జు పురోగమించి నట్లున్నాయి. ఇక్కడ చోట్లలో పరాజయాలు మాత్రమే జరుగుచున్నవి.

(రాయిటరు)

మిత్రసేన రైన్ దాటుట

[illegible]

అనుకూలమైన చేతులు [illegible] ఒక [illegible] జరిగినట్లు స్విస్ వార్తాపత్రిక [illegible] వున్నది.

ముల్‌హౌస్ ఆగ్నేయంలో స్విస్ సరిహద్దులకు దగ్గరగా ఒక స్థావరాన్ని ఏర్పరచుకోటానికి మిత్రసేనలు యీ దినం మొదటి ప్రయత్నం గా ప్రయత్నం చేశాయని స్విస్ రేడియో ఈ వార్త వెల్లడించెను. ఈ స్థలంలో సీక్ ఫ్రీడ్ శ్రేణి నిర్మాణం పూర్తి అయి యుండలేదు. ఫ్రెంచి సైనికులవద్దకి తాళలేక కొందరు జర్మన్ సైనికులు స్విట్జర్లాండులోకి పోవటానికి అనుమతి కోరుచున్నారు.

బెల్ఫోర్టు ప్రాంతాన యుండే జర్మన్ బలగాలకు ఫ్రెంచి పురోగమనంవల్ల మిక్కిలి ఉపద్రవం కలుగుచున్నది. అని వినమీదుగా ఉపసంహరిస్తే పక్కనాటుగా ముప్పుకు లోనుకావలసి వచ్చును. గనుక బెల్ఫోర్టు ప్రాంతంలోని జర్మన్ సేనలు దక్షిణంగా తిరిగి అట్టుకర్ఫ్ నుండి జర్మన్ సరిహద్దువరకు దాడిచేస్తున్న ఫ్రెంచివారినే అడ్డుటకు యత్నించవచ్చును. బెల్ఫోర్టు కోటను తుదివరకూ రక్షించుకోటానికి జర్మనులు బహు శ్రమపడుతున్నారు. ఒకవేళ ఆకోట త్వరలో పట్టబడితే సీక్ ఫ్రీడ్ శ్రేణి దక్షిణ ప్రాంతానికి ఉపద్రవం వాటిల్లుతుంది. అట్టి అవకాశాన్ని మిత్రబలాలు సకాలంలో వాడుకోవలెను.

మెట్టు పతనం

మెట్టులో శత్రు ప్రతిఘటన అంతమైంది. జనరలు పేటన్ సేనలు యీ రాత్రి జర్మనీలోకి రెండుమైళ్లమేరా వెళ్లగలిగినవి. ఇక్కడ మిత్రబలగాలు ఫెల్స్‌బర్గ్‌కి 23 మైళ్లు యీశాన్యంలో సార్ నదిమీదనుండే మెజ్జిగ్‌కు 2 మైళ్లు పశ్చిమాన నున్నయి. ఇతర అమెరికన్ దళాలు సార్ పశ్చిమాన 4 మైళ్లలోనున్న సెహింగేన్ అను స్థలం సమీపిస్తున్నవి.

థేలో సాలియన్‌కు 10 మైళ్లు మార్పుగా నుండే డ్యూజ్ అను ముఖ్య రహదార్లు కూడలి స్థలం యీ మధ్యాహ్నం ఆక్రమింపబడెను. మెట్టులో శేషించియుండే జొందరు శత్రు సైనికులను అమెరికనులు హతమారుస్తున్నారు.

ఆల్సెస్ లో రైన్ లో ప్రధాన దుర్గమగు మెట్జు 12 రోడ్లకు 14 వంతెన మార్గాలకు కూడలిస్థలం. ఈ దుర్గం చుట్టూ ఆధునిక ఆయుధ సామగ్రులతో నిండిన పలుకోటలు కలవు.

మెట్జుకు వాయవ్యాన గంటెట్టావద్ద జర్మనులు యింకా మొండిగా పోరాడుతున్నారు. యస్. జుస్. సైనికులు మిత్రబలాలను అతి సమీపంలో ఎదుర్కొని యుద్ధంచేస్తున్నారు. జర్మన్ హుంగార్డు సైనికులు కోటలనుండి పోరాడుచున్నారు. జర్మనీలో చొరబడిన జనరలు పేటన్ బలాలు సార్ నదికి 4 మైళ్లలోనున్న కెయిర్లిన్‌గెన్ అను స్థలమును సమీపిస్తున్నయి.

గైలెంకిర్చెన్‌వద్ద జర్మన్ తిరుగుదాడి విఫలత

గైలెంకిర్చెన్ ఆవల యీ దినం జర్మనులు రెండు మూడు తిరుగుదాడులు జరిపారు. ఒక దాడి ప్రారంభం కాకపూర్వమే తిరుగగొట్టబడెను. రెండోదాడిలో జర్మనులు కొంతస్థలం పట్టుకోగల్గి కాని వెంటనే మనసేనలు ఆ స్థలాన్ని తిరిగి వశపరుచుకొన్నవి. గైలెంకిర్చెన్‌వద్ద సీక్ ఫ్రీడ్ శ్రేణి జర్మనులకు రక్షణగా నున్నప్పటికీ వారు దానిని రక్షించుకొనేందుకే ప్రయత్నిస్తూ మిత్రపురోగమనాన్ని అడ్డుటకు పలుచిన్న తిరుగుదాడులు సాగించారు. అయితే శత్రువు ఏమాత్రం స్థలం పట్టుకోలేక పోయెను. గైలెంకిర్చెన్ నుంచి సీక్ ఫ్రీడ్ శ్రేణిమీదికి దాడిచేస్తున్న బ్రిటిషు దళాలు తీవ్రంగా యుద్ధం చేస్తున్నాయి. ఈ ప్రాంతానికి జర్మనులు అదనపు దళాలను రప్పించి యున్నారు. బ్రిటిషువారు గైలెన్‌కిర్చెను ఆగ్నేయ రెండుమైళ్ల కజాలు ముందు వెళ్లిరి.

మోసెల నదిపశ్చిమాన జనరలు మాంట్గమరీ సైనికులు మరికొంత ముందుకు నడిచారు. మెట్జెన్‌నుంచి పశ్చిమాన నున్న మిత్రబలాలు [illegible] యు, జర్మన్ సరిహద్దునుండి అయిదు మైళ్ళలో మాత్రమే యున్నవి.

అమెరికన్ ప్రథమసేన 40 వేల జనాభాగల ఎస్పుకీల్ అనే జర్మన్ పట్టణాన్ని పక్కనాటుగా వదలిపెట్టి కొలోంబ్ సమీపమునకు కదుపుచూపుమేరలోకి వెళ్లింది. వారు పశ్చిమాన్ ఆడుచు ఉత్తరమొకవేపుగా వెళ్ళారు. కొన్ని సేనలు ఎస్పుకీల్ పశ్చిమమునకూ, యింకా కొన్ని సేనలు దక్షిణంగానూ వెళ్లినవి. (రాయిటరు)

ఉప్పుడు పెయ్యం

మదరాసు, నవంబరు 21: మదరాసు నగరంలో ఉప్పుడుపెయ్యం ఇమనుశాస్త్రి గలవారికి నవంబరు 21 నుండి బదులే ఉప్పుడు పెయ్యం, మిశ్రమపెయ్యం యివ్వబడునని అధికారులు ప్రకటిస్తున్నారు. ఉత్తర జిల్లాలలో వారికి కలవ ఉప్పుడు పెయ్యం తీసుకుపోతే తిప్పిపంపి.

నిష్పక్షనాయకుల నిర్ణయం

ప్రభుత్వం తోడ్పడును

స్టేట్ కౌన్సిలులో ప్రశ్న

న్యూఢిల్లీ, నవంబరు 21: పరిష్కార సంఘాన్ని నియమించాలంటూ నిష్పక్ష సభా ప్రముఖులు కొనియాడిన నిర్ణయాన్ని గురించి మంగళవారం నాడు కౌన్సిల్ ఆఫ్ స్టేటు సమావేశంలో పండిత హృదయనాథ్ కుంజ్రూగారు ఈ క్రింది ప్రశ్న అడిగారు.

(అ) మరింత శీఘ్రమే అంగీకారం కుదుర్చుటకు పద్ధతిని భారతీయులే నూరించదగిన నేమి మంచిది" అని వైస్రాయిగారు (1944 ఫిబ్రవరి 17 తారీఖున కేంద్ర శాసనసభలో ఉపన్యాసమిచ్చిన ప్రసంగ సూచనల నిరాకరణను ప్రస్తావిస్తూ) చెప్పినమాట నిజమేనా?

(ఆ) "రాజ్యాంగ దృష్ట్యా, రాజకీయ రీత్యా అల్పసంఖ్యాకుల ప్రశ్నను మరి సమస్యను సాకల్యంగా పరిశోధించే నిమిత్తం నిష్పక్ష" సభ సాధనాయి సంఘము వారు నియమించు నిదానాలు సంఘాన్ని నియమిస్తారన్న సంగతి ప్రభుత్వానికి తెలుసా?

(ఇ) ఈ సంఘం పట్ల ప్రభుత్వవారి వైఖరి ఎలా ఉంటుంది? ఎలాటి సహాయం చేస్తారు?

కుంజ్రూగారడిగిన ప్రశ్నకు సభానాయకుడైన సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు సమాధానం చెపుతూ, పరిష్కార సంఘ వారు ఏదైనా సమాధానం గాని తగిన సహాయంగాని అపేక్షిస్తే ప్రభుత్వవారు సానుకూలంగా విచారిస్తారన్నారు.

ఈ సంఘానికి కాంగ్రెసు ప్రోత్సాహం కలదని ప్రభుత్వానికి తెలుసా అని హుసేన్ ఇమామ్‌గారు రదగగా నా కేమీ ఆ సంగతి తెలియదు. అలాగని మీ రనుకుంటే అనుకోవచ్చునని సర్ ఉస్మాన్‌గారు బదులు చెప్పారు.

ప్రభుత్వబిల్లుల ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 20: నేటిదినం కేంద్ర శాసనసభలో పద్నాలుగు ఓట్ల సభ్యత్వమై ఒకసభ్యుడు అడిగిన ప్రశ్నలకు ప్రత్యుత్తరమిస్తూ, ఇతర అంతర్జాతీయ సమావేశములలో భారతదేశం పాల్గొనుట గురించియు, ఈ సమావేశాలకు భారత ప్రతినిధి వర్గాలను నియమించుటను గూర్చియు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నట్లు సర్ మహమ్మదు ఉస్మానుగారు చెప్పిరి.

కడచినవారం భారత అసెంబ్లీలో ఆమోదింపబడిన ప్రభుత్వబిల్లులను సభవారు ఆమోదించినమ్మట స్టేటు కౌన్సిలుసభ సమావేశం మంగళవారంనాటికి వాయిదా వేయబడెను.

సభ ముగింపు

న్యూఢిల్లీ, నవంబరు 21: అంతర్జాతీయ ఆహారసరఫరా సమాయకమునకు సంబంధించిన తీర్మానం ఆమోదించినమ్మట స్టేటు కౌన్సిలుసభ సమావేశం మంగళవారంనాటికి వాయిదా వేయబడెను.

మద్రాసు రాజధాని చేనేత పారిశ్రామికులు

వాణిజ్య సభ్యుని వద్దకు రాయబారము

న్యూఢిల్లీ, నవంబరు 20: మద్రాసు రాజధాని చేనేతకార్మిక సంఘపక్షమున ఒక రాయబారవర్గము వాణిజ్య శాఖ సభ్యులవద్దకు వెళ్లి తమ కార్యదర్శి దేవదాస్ అప్పర్ హైమనీగారి ద్వారా ఈ రాయబారవర్గమువారు ప్రధానంగా నాయకులుగా నుండి, యుద్ధకాలమందు చేయబడుచున్న "బాండ్ యూజ్ పోర్టు" చేయవలసిన పనులను గూర్చియు, దేశీయ పరిశ్రమలలో ఎన్నినూలు కొరవడగానుండుటను గూర్చియు రాయబార వర్గమువారు వాణిజ్య సభ్యులకు, కార్యదర్శులకు తెలియజేసిరి. వీరు మరియు ఎగుమతి దిగుమతులకు సూలు కోటా యివ్వవలసినదని రాయబార వర్గమువారు మనవిచేసిరి.

ప్రయాణాలు తగ్గించమన్న ప్రకటనలు

ఇక మానివేస్తారట

న్యూఢిల్లీ, నవంబరు 21: రైలుప్రయాణాలు తగ్గించుటకు ప్రభుత్వం పత్రికలలో వెయ్యబడ్డిన ప్రకటనా పరంపర ఆపివేస్తున్నారని తెలుస్తోంది. పత్రికల వారితో ప్రస్తుతం ఖరారు ఉన్న లేవరకే ప్రకటనలు అచ్చువేయవలెని ఇప్పటికే ఆదేశించిన పోస్టరు, నోటీసులు పూర్తిచేస్తారు. సమాచారశాఖవారు, నేవల్ వార్ ప్రచారవారు, ఆలిండియా రేడియోవారు ఇక ప్రయాణాల ప్రచార సమయం ఉపయోగించవలసిందిగా కోరబడినారు. అయితే అన్నింటికీ ఈ ప్రకటనలవల్ల ప్రయోజనం కనిపించలేదు. వాణిజ్య సభ్యులు, ప్రజాసంఘాలు అనుకూలిస్తేగా విమర్శించవు. భారతీయ రేడియోలో నుంచి రేడియోలో మాత్రమే చదువబడునని కేవలం అధికారంగా ప్రయాణాలు తగ్గించమన్న ప్రకటనలు చదువబడుచున్నవి. ఈ విషయంలో ప్రకటనలవల్ల ఎవరూ లేదని తెలిపారు. కనక ప్రయాణికుల దృష్టిగానూ ఈ ప్రకటన లాపవేరు. ఇక్కడ ఆశ్చర్యం లేదు: ఇవి నిజంగా అధికారోత్పత్తి ప్రకటనలను గుర్తించక్కర్లేదు. [illegible]

విశాఖపట్నం కరువు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, నవంబరు 21: మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:

బర్మా కాందిశీకుల రాక, బర్మాతో వ్యాపారం నిలచిపోవుట, కార్మికులకు పని లేకుండుట, 1943 అక్టోబరులో సుడిగాలి, ఆహారలేమి మున్నగు వివిధ కారణాల వల్ల విశాఖపట్నం జిల్లాలో కొన్ని భాగాలందు తిండి బడలికలు ఉధృతమై యిక్కట్టులు గల ఆర్థిక మాంద్యంలో ఎక్కువయినవి. విశాఖపట్నం జిల్లాలోకి గూడ కొన్ని కలరాకేసులు వచ్చినవి.

కనుక 1944 ఆగస్టు 14 ప్రభుత్వంవారు విశాఖపట్నానికి 8 మైళ్ల దూరమున నుండు సీతమ్మధారయందు పేదల వసతి గృహం వైద్య సహాయంతోగూడ ఏర్పాటు చేసిరి. ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి, శ్రీకాకుళం తాలూకాలందు కొన్ని గ్రామాలలో ఉచిత భోజనశాలలు 17 స్థాపించబడి రూ 3, 15,000 ఖర్చుచేయబడెను. అంట వైద్యసహాయంకూడ ఏర్పాటు చేయబడుచున్నది.

విశాఖపట్నం జిల్లాలో యిటీవల అమలుజరుపబడుచుండిన ఇంధనాల రేషనింగు కొంతవరకు ఆహారపదార్థ పంపకానికి తోడ్పడగలదు.

రోడ్ల అభివృద్ధికి రూ 70 కోట్లు

స్పెషలు ఇంజనీరు నివేదిక

మదరాసు, నవంబరు 21: మదరాసు ప్రభుత్వంవారు నియమించిన స్పెషలు రోడు డెవలపుమెంటు ఇంజనీరుగారు ఇరవదేడ్లలో చెన్నరాష్ట్రమునందు రోడ్ల అభివృద్ధికై రూ 70 కోట్ల ఖర్చుల అంచనాలను తయారుచేసిరి. ఉన్న ట్రంకు రోడ్లను మార్కెటు రోడ్లను 5104 మైళ్లు బాగు చేయుటకు, 14987 మైళ్ల రెండోతరగతి రోడ్లను జిల్లారోడుగా అభివృద్ధిచేయుటకు 7849 మైళ్లమూడోతరగతి గ్రామాలరోడ్లను జిల్లారోడుగమార్చుటకు 8822 మైళ్ల గ్రామాల రోడ్లను బాగుచేయుటకును, 85 మైళ్లు, నేమనలు హైవేసు, 1863 జిల్లా మేజరు రోడు, 4955 మైళ్లు యితర జిల్లారోడ్లు, 13141 మైళ్లు గ్రామాలరోడు క్రొత్తగా వేయుటకు రూ 45 కోట్లు, వంతెనలు కట్టుటకు రూ 262 లక్షలు అంచనా వేయబడెను.

క్రొత్త రోడ్లన్ని గ్రామాలను నగరాలతోను పరిశ్రమ కేంద్రాలతో, మార్కెటులకు కలుపుటకుద్దేశింపబడినవి కాని, రైలుతో పోటీగనుండుట్టి కావు.

దేశ రాష్ట్రంలో 1,26,'65 చదరపు మైళ్ళకు 4,93,4'; 800 జనసంఖ్యకు నుండినట్లు పీడులు కాక రోడ్లు 36,670 మైళ్ల రోడు 1942 లో గలవు. అదు 16,000 మైళు మాత్రం కొంచెం బాగున్నవి. యుద్ధానంతరం రోడ్ల అభివృద్ధి విధానంలో 500 మించిన జనసంఖ్య గల 23,872 గ్రామాలను రోడ్లతో కలిపి- జనసంఖ్యలో నూటికి 95 నుండి 97 వరకు ప్రజలకు రోడ్లు అందుబాటుగా నుండునట్లు స్కీములు తయారుచేయబడెను. రాష్ట్రంలో మొత్తం నగరాల గ్రామాల సంఖ్య 35,836. అందు 12,464 మాత్రం 500 లకు తక్కువ జనసంఖ్య గలవి.

మేయరు ఎన్నిక

మదరాసు, నవంబరు 20: మదరాసు కార్పొరేషను సభ్యులలో బ్రాహ్మణేతరులందరి సభ నిన్న సమావేశంకాలం దివంగతవనములందు మేయరు యెన్నికకు అభ్యర్థిని నిర్ణయించుటకై జరిగెను. సభలకు అభ్యర్థులలో బ్రాహ్మణేతర్లు ఎక్కువ మంది తోటే ఎన్నుకోబడిరి.

మినిస్టరుగారు తాము బుధవారం కార్పొరేషను సమావేశంలోగల జరగనుస

ప్రాతినిధ్యములేని తావులలో సోల్‌యేజన్సీకి దరఖాస్తులు కావలెను.
పోస్టల్ ఆర్డర్లు వెంటనే గమనింపబడును.





మంచి కాంతి! నాణ్యమైన రకం!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు
(రిజిస్టర్డు)

అన్ని సైజులలో	2, 1, 3/4 & 3/4	సైజు	100	స్టోనులకు	రు. 25/-
తగ్గింపురేట్లు.	2½. 3. 4 & 5	..	100	..	.. 17/-
	6. 7. 8. 9 & 10	..	100	..	.. 15/-
	11 to 20	..	100	..	.. 14/-

ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి,
జాయలర్, :: తిరుచునాపల్లి.

రాష్ట్రవార్తలు
(మావిలేఖరుల వద్దనుండి)

రాజమహేంద్రవరము

నవంబరు 19: ఆదర్శనాట్య బృందము వారి నర్తనశాల ప్రారంభోత్సవము 14 తేదీ జరిగెను. శ్రీ పసుమర్తి కృష్ణమూర్తిగారు శ్రీ లక్ష్మారెడ్డిగారు ప్రదర్శనములను గావించిరి. స్వాగతోపన్యాసకులు శ్రీ జి. వి. స్వామిగారి తేనీటి విందుతో ఉత్సవము ముగిసెను. స్వ. వి.

రాజంపేట

నవంబరు 19: రాజంపేట విద్యార్థి సంఘ జనరల్ బాడీ సమావేశం 18-11-44 తేదీన జి. హనుమంతరెడ్డి అధ్యక్షతన జరిగెను. ఇ. రామకృష్ణారెడ్డి కార్యదర్శిగనూ, మరి 8 మంది వర్కింగ్ కమిటీ సభ్యులుగనూ యెన్నుకొనబడిరి.

నూజివీడు

నవంబరు 18: స్థానిక విద్యార్థి, యువజన, కిసాన్ కాంగ్రెసుల యాజమాన్యమున జాన్వారిలాలు జన్మదినోత్సవము, శ్రీ ఉయ్యూరు కుమారరాజావారి అధ్యక్షతక్రింద జరిగినది

కస్తూరిబా స్మారకనిధి తాలూకా సంఘము సమావేశమై, లెక్కలు ఆమోదించినది.

నిడుబ్రోలు

నవంబరు 18: కెప్టన్ జి. టి. బి. హార్వే (ప్రొవిన్షియల్ అగ్రనైజరు అఖిలభారత నేషనల్ వార్ ఫ్రంటు మద్రాసు) శ్రీ పి. వి. కృష్ణయ్య చౌదరిగారు జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీ ఆర్. సి. జోషి ఐ. సి. యస్. గారు యిచ్చటకు వచ్చిరి. ఇచ్చట వారు రోజులనుండి జరుగుచున్న విలేజి గార్డ్సు ట్రయినింగు శిబిరము చూచిరి శిక్షణ రిట్ ఆఫీసరు ఆర్. కోటీశ్వరరావు శిక్షణ రిట్ లీడరు శ్రీ కె. వెంకయ్యచౌదరిగార్లు వారికి స్వాగతమిచ్చి పుష్పమాలలు వేసిరి.

పాలకొల్లు

నవంబరు 19: పాలకొల్లు బ్రాంచికు అందుబాటుగా లేనందున లజపతిరాయపేట, మద్దాల వారిగరువు సోమేశ్వరం అగ్రహారం యీ ప్రదేశములలో గ్రంథాలయముగాని పఠనాలయముగాని లేని కొరత ఏర్పడినది. ఈ కొరత తీర్చుటకు పెద్దలు కొందరు తమకు వచ్చుచున్న హిందూ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్ర పత్రికలు ఈశ్వర ఉచిత పఠనాలయము అను పేరుతో నడపబడు సంస్థ ముద్దాల వారిగరువున కో ఆపరేటివ్ స్టోర్సు ఆవరణలో వుచుటకు స్థిరపరచుకుని నిన్న రాత్రి పాలకొల్లు కో ఆపరేటివ్ ప్రెసిడెంటు శ్రీ పోలిశెట్టి వెంకటసుబ్బారావు గారు ప్రారంభోత్సవము జరిపిరి.

స్త్రీ పునర్వివాహం

బరంపురం, నవంబరు 18: పూరీలో బ్రాహ్మణ నియోగి కుటుంబానికి చెందిన శ్రీమతి వద్దిపర్తి శేషమ్మగారికి శ్రీ కొట్టూరు గోపాలకృష్ణారావుగారికి వివాహం హిందూశాస్త్ర ప్రకారం జరిగింది. వధువు నర్తపురం రిజిస్ట్రారు ఇన్‌స్పెక్టరు శ్రీ వద్దిపర్తి రాఘవేంద్రరావుగారి పినతండ్రి కూతురు. వరుడు విజయనగరం సంస్థానం ఫారెస్టు డిపార్టుమెంటులో పని చేస్తున్నారు. గుణపూరుపురోహితులు కుండిలి చంద్రశేఖర శాస్త్రిగారు వివాహం చేయించారు.

ఉత్తర విశాఖలో చలిజ్వర బాధ

ఆంధ్రవైద్యులు సాయపడాలని హరిసర్వోత్తమరావుగారి ప్రకటన

ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఉత్తర విశాఖపట్నము జిల్లాలో సంచారము చేసి అక్కడి దుస్థితిని గుర్తించి తమ నివేదిక తయారుచేసినారు. ఈ నెల 26 వ తేదీన గుంటూరులో ఆంధ్రమహాసభవారికి అందజేస్తారు. వారిని మావిలేఖరి కలుసుకోగా ఈ విషయాలు చెప్పినారు:

ఉత్తరవిశాఖ జిల్లాలోని కరువుప్రాంతాలను ముఖ్యంగా సందర్శించి రానున్న గ్రామప్రజల స్థితిని జాగ్రత్తగా పరిశీలించితిని. శ్రీకాకుళం, నర్సన్నపేట, టెక్కలి, సోంపేట, యిచ్ఛాపురం, పాతపట్నం, చీపురుపల్లి తాలూకాలలో షుమారు 15 గ్రామాలు చూచితిని. యెక్కడపట్ల జెల్లివారి తిండిలోటు, వస్త్రములలోటు, పుళ్లు, శీతల జ్వరాలు, విడిచిపోయినయిళ్లు, పాడుబడిన గోడలు మాకు కనపడినవి.

ఒక్క విషయం మాత్రం యిప్పుడే ప్రపంచానికి ప్రకటించకుండా వుండలేకపోతిమని వాపోయుచున్నది. చలిజ్వరాలచేత కృశించి నశించిపోయే ప్రజాసమూహం యీ ఉత్తరవిశాఖజిల్లాలోని సముద్ర ప్రాంతాలలో చాలా యెక్కువగా వున్నది. వీరికి మందులు అందటంలేదు. పథ్యానికి డబ్బు లేదు. ఆస్పత్రులకుచేర్చే ఏర్పాట్లు కానరావు. చలిజ్వరపు బాధ కూడా ఎక్కువగావున్నది. దీనికి సంబంధించిన దృశ్యాలు కడుకిక్కడితే గుండెబద్దలౌతూవుంది దీనికిమాత్రం ప్రతీకారాలు యిప్పటికీ ఏమీజరగలేదు. ఆంధ్రదేశంలోని యింగ్లీషు వైద్యులు దేశీయవైద్యులు అందరు నడుమ్మటి వెంటనేపనిచేయవలసింది. పిరికలహాలతో పేరి అధికారంక్రింద లోగపీడితులకు సేవచేసే యువక బృందం ముందడుగు వేయవలసియుంది. తగిన పరిశ్రమ వెంటనే జరగకుండని అత్యవసరమైన యీ కార్యక్రమానికి మిత్రులు పూనుకుంటారని ధర్మప్రభువులు ద్రవ్య హాయం చేస్తారని ఎదురు చూచుచున్నాను.

బళ్లారి రైతుల రాయబారము

అదవాని, నవంబరు 19: బళ్లారిజిల్లా కలెక్టరుగారివద్దకు బళ్లారిజిల్లా రైతుసంఘ వాయకులు రాయబారము వెళ్లినారు. ఒక మెమోరాండము తయారుచేసినారు. అందులో ముఖ్యాంశాలు (1) నేదైవ్వపు పనిముట్లకు ఇనుము విరివిగా సరఫరా చేయవలెను (2) ఒంగోలు మైసూరు ప్రాంతాల నుంచి ఎద్దులను తెచ్చుకోడానికి గవర్నమెంటువారు ఉత్తరువులు యివ్వకలెను (3) ఆదోని తాలూకా రాంపురములో తుంగభద్ర ఆనకట్టకుపడ్డ పెద్దపెద్ద కంద్రాలను వెంటనే పూడ్చివేయవలెను. అట్లా చేస్తే 1600 యకరాల భూమిలో రెండుకాలాలు పండించడానికి అవకాశము కలగుతుంది (4) 26 యకరాలు ఉన్న ప్రతిరైతునూ యెంత ధాన్యము నివచేసే దిన్నీ లెక్క తెలియజేయవలెననే ఉత్తరువు సరద్దు చేయవలెను. (5) పత్తిసరళల్లో రైతులు నష్టపడినారు. అందువల్ల 1943 వ సంవత్సరము కంట్రోలు రేటుకు గవర్నమెంటువారే పత్తిని కొనవలెను. ఈ మొదలయిన విషయాలను విని కలెక్టరుగారు ఈ విధముగా సమాధానము చెప్పినారు. "ధాన్యం విషయములో లెవిన్యూ బోర్డు ధరలను నిర్ణయించు పేరింది దానికి నేను ఏమీ చెప్పలేను. పత్తిసరళ అంతర్జాతీయ మార్కెట్టులకు సంబంధించినది. ఇదే విధముగా కాఫీ టీ ధరల విషయములో కూడా ప్రజలు నష్టపడ్డారు. మాన్యులు కష్టపడేటా - ప్రాక్టిసు విషయములో రెండు మూడు రోజులలో ఫీల్ ఇంజనీరు వస్తారు, చూస్తారు. విమ్యా కోటా బళ్లారిజిల్లాకు 1000 టన్నులు ఇంకా కేటాయించడానికి సాధ్యము కాదు. అయినా ఆలోచిస్తాను. ఇవన పనిముట్లు ఎద్దుల దిగుమతి ఎరువుల విషయమై తగిన ప్రయత్నము అంతా చేస్తాను."

ఫిల్లికి ధాన్య ఉత్పత్తిదార్ల సంఘం రాయబారవర్గము

నిడుబ్రోలు, నవంబరు 18: ఆంధ్ర రాష్ట్ర ధాన్య ఉత్పత్తిదార్ల మహాసభ తరపున శ్రీయుతులు పి. బి. నాయుడు (ఉత్పత్తిదార్ల కౌన్సిలు ఉపాధ్యక్షులు) నన్నపనేని వెంకటసుబ్బయ్య ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి మరొకరు మహాసభ తీర్మానములు ఇండియా ప్రభుత్వము వారికి సమర్పించి, ఆహారశాఖ పథ్యనియమములు సడలించుటకు యీనెలాఖరు ఢిల్లికి సయనమై వెళ్లిరి.

భద్రరాజుగారు ఎ. సి. ఎస్.

బొంబయి, నవంబరు 17: ప్రస్తుతము కెయిరా కలెక్టరుగా వున్న జస్టిస్ పార్టీ నాయకులు భద్రరాజు రామారావు, ఐ. సి. ఎస్. ధాన్యశాఖ జిల్లా అడిషనల్ సెక్రటరీగా నియమింపబడిరి.

నేతనేయు వారికి నూలుపరఫరా

గుంటూరుజిల్లా నూలువర్తకుల సంఘంవారి కోర్కెలు

చీరాల, నవంబరు 18: గుంటూరుజిల్లా నూలువర్తకులసంఘ కార్యనిర్వాహకసభ ఈ వూరిలో శ్రీయుత నూనె గోవిందరాజులు శ్రేష్ఠిగారి అధ్యక్షతను జరిగినది. సభలో నూలువర్తకులకు నూలునేయువారికి గల పరిస్థితులు చర్చించినపిదప సంఘమువారు ఈ క్రింది తీర్మానములు గావించిరి. (1) నూలునేయువారికి ఈ జిల్లాలో నూతననూలు పరఫరా విధానము క్రింద సప్లయి చేయుచున్న నూలు వారి అవసరములకు చాలనందున, 20, 21, 24, 60, 12½, 14½ కౌంట్లలో నేతనేయువారికి సప్లయి ఎక్కువచేయుమనియు, చిల్లరనూలువర్తకులు (తెల్లనూలు అమ్ముచూరు) రంగునూలు అమ్మగూడదని నిషేధించుటవల్ల రంగునూలు దొరకక నేయువారు యిబ్బంది పడుచున్నందున పైకారణము తెల్లనూలుతో బాటు రంగునూలుకూడా అమ్ముటకు అనుమతించుచు ఉత్తరువులు సాదరు చేయుమనియు, నూలు బేళ్లు మిల్లు నుంచి తెప్పించి డీలర్లకు సప్లయిచేయు కన్‌సైనీలకు ప్రస్తుతం నూతననూలు పరఫరా నిబంధనలక్రింద ఏర్పాటుచేయబడిన లాభముల పరిమితి వారిఖర్చులకే చాలనందున వారి లాభముల పరిమితి హెచ్చించవలసినదనియు మద్రాసు రాష్ట్రీయ చేనెత్తైలు కమీషనరుగారిని కోరుచూ తీర్మానములు గావింపబడెను. మరికొన్ని తీర్మానములు గావింపబడినపిదప సభ ముగిసెను. (స్వ. వి)

ఊటకొండ ఘటనికేసు

కర్నూలు, నవంబరు 15: ఊటకొండ గ్రామస్తుడు పెదతిమ్మారెడ్డి అనే అతడు తన బాధనురిదికి కొంత ఆస్తిరాయించివ్వనాడు. ఆ సందర్భములో పెదతిమ్మారెడ్డికి అతని తిమ్మాడు నాగిరెడ్డికి మనస్పర్థ వచ్చింది. అది ఫలితముగా అన్నగారిని నాగిరెడ్డి గత జూలై నెల 9 వ తేదీన చంపివేసినాడనే నేరము విచారణకు కర్నూలు సెషన్సు జడ్జి శ్రీ ఆర్. శివరామకృష్ణగారి (ఐ. సి. యస్.) కి వచ్చింది.

ముద్దాయి తాను సర్దోషిని అన్నాడు. బావమరదే అతని అనుచరులతో వచ్చి తన సోదరుని చంపివేసినాడు అని గ్రామ మేజస్ట్రేటు ఉత్తరకాయితంమీద బలవంతముగా తన వేలిముద్ర వేయించి నేనేనేరము చేసినట్లు నేరముమోపినాడు అని ముద్దాయి చెప్పుకొన్నాడు.

ప్రాసిక్యూషన్‌వారు తెచ్చిన కేసు కేవలము కల్పితము అని జడ్జీగారు తీర్పు చెప్పినారు. ముద్దాయిని వదిలిపెట్టడానికి ఉత్తరవు చేసినారు.

దేవాలయములో దొంగతనమునకు శిక్ష

హిందూపురము, నవంబరు 20: మాసముక్రిందట తుమ్మారిగాని శ్రీ సత్యనారాయణస్వామివారి దేవాలయమున స్వామి విగ్రహముపైనున్న వెండి ఆభరణములు అపహరించెనని మైసూరు జిల్లావాసి శ్రీనివాసప్ప అను నాతనిపై స్థానిక పోలీసు సబ్ మేజస్ట్రేటు కోర్టులో కేసుపెట్టగా మేజస్ట్రేటుగారు ముద్దాయికి 3 నెలల కఠిన శిక్ష నొసగిరి.

జిల్లా మేజస్ట్రేటుగారు క్లోగ్ హిందూపురమున యిటీవల వుండుటవల్ల గ్రామస్థులు దసరాతరువు డిసెంబరు వరకు దీపములుంచను అనుమతించిరి.

పేరుశెనగ పంట

తూర్పుగోదావరి, కృష్ణ గుంటూరు జిల్లాలందు అక్టోబరులో వానపడలేదని, ప్రారంభంలో వానలులేక విశాఖ, కర్నూలు, బళ్లారి, అనంతపురము, దక్షిణ ఆర్కాటు, కోయంబత్తూరు, మధుర మొదలగు జిల్లాలందును, పేరుశెనగపంట చెడిందని అధికారులు ప్రకటించుచున్నారు. ధరలు విజయనగరంలో 8% తగ్గి, బళ్లారి, ఆదోని, హిందూపురం గుంటకలులందు మార్పులేక, యితర చోట్లంతా పెరిగినవి.

తునిలో అన్నదానము

తుని, నవంబరు 16: ఇక్కడ అయిదు వందల రూపాయలు ఖర్చుచేసి దీనులకు అన్నదానము జరిగింది. ఇందుకు బట్టల వర్తకులన్నూ, బాలభటసంఘమువారున్నూ ఇంకా యితర పౌరులన్నూ సాయపడినారు. హెడ్‌మాస్టరుగారు చాలా సహాయము చేసినారు.

రేషనింగ్ శిక్ష

శ్రీ మేడం వెంకయ్యగారు వైద్యులు ధనికులు, ఆయనకుమారుడు చంద్రయ్యగారు కొత్రలు ఎరుగుతి చేయడానికి ప్రయత్నము చేసినారనే నేరము మోపినారు. స్టేషనకి పబ్లిక్ మేజస్ట్రేటు చంద్రయ్యగారికి రు 50 లన్నూ, వారి నౌకరుకు రు 5 లన్నూ జుర్మానా వేసినారు. జుర్మానా చెల్లించక పోయేటట్లయితే వారము రోజులు విడిపుయిరు అనుభవించవలెను, అన్నారు.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!

..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

WILLS'S
SCISSORS CIGARETTES

The land of Culture!

భారతదేశముయొక్క విజ్ఞాన సాంప్రదాయము - శిల్పము - సంగీతము - నాట్యములు - కళలు - వృత్తులు. ప్రాచీన వైభవమును ప్రస్ఫుటముగా జ్ఞాపకపరచుటయేగాక, భావికాలమునకు నిరంతరము ఉద్దీపకారములుగా నున్నవి.

కాబట్టి, ఆకర్షణీయమైన ఈ విషయములపై చిన్నఫిలిములు, యేనాటికానాటికి, గొప్ప పరిజ్ఞానశక్తులలో కొన్నిగా నువకరింపగలవు.

INFORMATION FILMS OF INDIA



1840 లో స్థాపింపబడిన ఒక ఇండియ కర్మాగారము

25-11-44 శనివారం నుండి ప్రారంభము

మౌంట్ రోడ్. వెల్లింగ్టన్ ఫోన్: 2394.

డిల్-కీ-బాత్ (హిందీ)

వనమాల, ఈశ్వరలాల్, దుర్గాకోటి, దీక్షిత్, తదితరులు నటించిన ఫిలిం.

ఒక కవి - పగటి స్వప్నములోని ఒక జవరాలు - మంగుల మాయావి - అత్యాశ గల అత్తగారు - కీళ్లతో యెంత కథ నడుస్తుందో చూడండి.

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegram : "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు

రిజిస్టర్డు

నెం. 61228 నెం. 61228

రాయల్ స్టార్ వజ్రములు

గ్యారంటీ పాను గెట్టెడిమ్మిలో తయారుచేయబడిన రాళ్లుపెట్టిన నగలు మావద్ద చిక్కును.

బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్హులు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారు, తిరుచినాపల్లి.

GILLETTE

గిలెటు యిప్పటికీ ప్రపంచంలో కెల్ల ఉత్తమమైన క్షౌర పద్ధతి. ఇంక యే యితర పద్ధతిగూడ క్షౌరంలో యింత కంటె సుఖంగా వుండదు. మీరు బ్లూ గిలెట్ గాని గిలెట్ "స్టాండర్డు" బ్లేడ్లు గాని యేవి వాడినప్పటికీ, నిర్దుష్టంగా క్షౌరంచేసుకోవచ్చును.

బ్లూ గిలెట్ బ్లేడులు
5 బ్లేడుల ప్యాకెట్ రు. 1/-
గిలెట్ "స్టాండర్డు" బ్లేడులు
12 బ్లేడుల ప్యాకెటు రు. 1/8/--

BLADES

బరువు నెత్తుకొనుట



ఫ్యాక్టరీ ప్లాంటు, టెరిఫోనులు, రవాణాలు—అన్ని యుద్ధకాలపు తాకిడిని భరించుచున్నవి. నేటి పరిస్థితులలో అనివార్యమైన పరిస్థితులందు, అవసరమైన యెక్కువ తాకిడికి యిండియా టైర్లు జయప్రదముగా ఆదుకొనుచున్నవి.

INDIA TYRE & RUBBER COMPANY (INDIA) LTD

కరణాలను నిరుత్సాహపరిస్తే

ధాన్యసేకరణవిధానం కుంటుపడుతుంది

బళ్లారిజిల్లా గ్రామోద్యోగ సంఘాధ్యక్షుని ప్రకటన

బళ్లారిజిల్లా గ్రామోద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ అరికర భీమరెడ్డిగారు కార్యదర్శులు, శ్రీ ఏరూరు సంజీవరావుగారు, శ్రీ ఆదవాని ప్రభుదేవరావుగారు క్రింది విధంగా వ్రాయుచున్నారు.

యుద్ధము ప్రారంభమైనదాదిగా జీవిత ఖర్చులు 2 లేదా 3 రెట్లు హెచ్చియున్నవి. గ్రామోద్యోగుల సంఘముల మొరలు ప్రభుత్వమువారు ఆలకింపకున్నందున గ్రామోద్యోగులు పడు ఆర్థికదుస్థితి చెప్పశక్యంకానిది.

మా కష్టసుఖములను ప్రభుత్వమువారికి విన్నవించుకొనుటకు రాష్ట్రగ్రామోద్యోగుల మహాసభ నేర్పరుచ ఆహ్వానసంఘమువారు తేదీ స్థలములు నిర్ణయించుటకు ముందే దీనిని ప్రభుత్వమువారు నిషేధించిరి. రాష్ట్రమండలిని వివిధవర్గాలకు చెందిన రాజకీయ, రాజకీయేతర పక్షములవారు తమ సభలు జరుపుకొను చుండుటవల్ల కలుగని ప్రయాణపు ఇబ్బందులు ఒక్క గ్రామోద్యోగుల సభవల్ల యెట్లు కలుగునో ఊహింపశక్యముగా నున్నది. వార్షిక సభలు సమావేశములు ప్రతి సంఘముయొక్క కనీసపు హక్కు. కష్టసుఖములను సమష్టిగా చర్చించుకొని సంఘముయొక్క కార్యక్రమమును నిర్ణయించు సన్నివేశము. ఇట్టి అమూల్యమైన హక్కు మాకు లేదనటచాలా విచారకరముగానున్నది. కనుక దీని తక్షణం రద్దుచేయవలెనని లేదా ప్రభుత్వమువారి కింకను ప్రయాణపు యిబ్బందులు కలుగుననుగాథమను విశ్వాసమున్న దీనిని మా సభల సమావేశముల ప్రతినిధుల సంఖ్య తగ్గించుచు సవరింపవలెనని కోరుచున్నాము.

ధాన్యసేకరణ లెక్కలు

ప్రభుత్వమువారు ధాన్యసేకరణ విధానము నమలుపరుచుటలో గ్రామకరణముల పనులు విపరీతముగా పెంచివారు. దీనిలో కరణములు వ్రాయవలసిన లెక్కలు లెక్కించిన రాతిరుండెకూడా కుదురకనూనదు. ఈ విషయము సర్వేగ్రామముల లెక్కలు తెలిసినవారికి బాగుగా గోచరింపగలదు. ప్రతిగ్రామములోను ప్రతిరైతుకు సర్వే నంబరువారీగా అతను పండించు ధాన్యమును అణాలలో అంచనావేసి అణాపైకము ఇన్నిసేర్లని నిర్ణయించు టేబిల్ ననుసరించి అతనికి పండిన పైరు మొత్తము వ్రాయవలెను. తరువాత అతని ఇంటి, నేద్యం, కూలి మొదలగు ఖర్చులకు గింజలు మినహాయించి ప్రభుత్వమునకు ఇవ్వవలసిన మొత్తము తేల్చవలెను. ప్రతి రైతుకు యెన్ని సర్వేనంబర్లుండునో వీటి నన్నిటిని సేకరించవలెను. ఒక్కొక్కరైతు తన భూమిలో కొన్నిటిని సాగు కిచ్చి యుండును వీటిని మినహాయించవలెను. ఇట్టి చిక్కులు అనేకములుకలవు ఇన్ని కష్టములకోర్చి ప్రభుత్వమునకు ప్రాణాధారమైన ధాన్యసేకరణ విధానమును విజయవంతముగ సాగించుటకు గ్రామోద్యోగి మూలమై యుండ అధిక శ్రమ పొందు ఇతనికి ఒక్క పైగూడా వేతనము హెచ్చింపక వీటిని తనకియుటకు సిబ్బందుల సేవ్వరుచుటలో ప్రభుత్వమువారు ధనముపోయుట ముఖ్యముగా గ్రామోద్యోగులపట్ల అనాదరణభావమే. గ్రామోద్యోగులకు నిరుత్సాహము కలిగిన ధాన్యసేకరణ విధానము కుంటుపడు ననుటలో నట్టి సందియములేదు.

దీని కుదాహరణముగా ప్రతిజిల్లాలో ఫిర్కాకు సస్లయి ఆఫీసరును నియమించుచున్నారు. మనజిల్లాలో ఇతనికి నెలవేతనము రు 70/- ఇతని జవానుకు నెలకు రు 30/- మొత్తము రు 100/- ఖర్చు ప్రతి ఫిర్కాకు 20 గ్రామాల కన్న ఎక్కువ ఉండవు. ఈ 100 రూపాయల అదనపు ఖర్చుకు 20 కరణాలకు ఒక్కొక్కరికి రు 5/- చొప్పున అలవెన్సు ఇచ్చి పైసిబ్బందిని తొలగించవలెనని కోరుచున్నాము. నిజముగా లెక్కలన్నిటిని వ్రాయవలసినది కరణము అతనికి అలవెన్సు ఇచ్చి నప్పుడు ఎక్కువ జనాభారితో త్వరిత కాలములో లెక్కలు తయారుచేయు ననుటలో ఎట్టి సందియము లేదు ఈ లెక్కలను ప్రస్తుతము ఉన్న రివిన్యూ ఇన్‌స్పెక్టర్లచే తనిఖీ చేయించవచ్చును. ధాన్యసేకరణ విధానమమలుపరుచవలసిన 10 జిల్లాలకు కరణమునకు రూ 5/- మేరకు అలవెన్సు ఇచ్చినా మొత్తము రూ 40000/- కన్న ఎక్కువ ఖర్చుకాదు. పైసిబ్బందులకు వినియోగించు ఇదే మొత్తము కరణములకే వినియోగించవలె నని ప్రభుత్వమువారిని కోరుచున్నాము

బళ్లారిజిల్లా గ్రామోద్యోగుల సభ

ఆదోని, నవంబరు 20: 16 వ తేదీన బళ్లారిజిల్లా గ్రామోద్యోగీయుల కార్యనిర్వాహకవర్గ సమావేశము శ్రీయుత అరికెర భీమరెడ్డిగారి అధ్యక్షతనను జరిగినది.

బళ్లారిజిల్లా కలెక్టరు "అనధికారముగల గ్రామకరణములను నెలకు 78-8-0 రూపాయల వేతనముపై ధాన్యసప్లయి ఆఫీసర్లుగ నియమించవలసినది" ఉత్తర్వు గావించియుండి.

ధాన్యసేకరణ విధానములో లెక్కలను వ్రాయు బాధ్యత గ్రామకరణాలపైనుంచి వారికి యెట్టి వేతనము హెచ్చింపక - పీ మీద తనఖీ చేయు సిబ్బందిని అనవసరముగ నియమించుచు ద్రవ్యమును వ్యయపరచుట చాల విచారకరమనియు, దానికి బదులుగ ప్రతి గ్రామకరణమునకు ఉపవేతనము ఇచ్చిన బాగుండునని తీర్మానించిరి.

ఈ తీర్మాన ఫలితముగా సప్లయి ఆఫీసరులుగ నియమింపబడిన ఆలూరు తాలూకాకు శ్రీ ఏరూరి సంజీవరావుగారును, ఆదోని తాలూకాకు శ్రీయుతులు కరణం దక్షిణామూర్తిగారును కరణం నారాయణరావుగారును కరణం బాలాజీరావుగారును పై పదవులను అంగీకరించు విషయమై అనుమతి నిచ్చిరి.

బ్యాంకింగ్ సవరణబిల్లు

1 వ పేజీ తరువాయి

యబ్యాంకులు, చిన్న చిన్న ఋణాలు ఇచ్చే బ్యాంకులు అభివృద్ధిచెందడానికి వీలుగా బ్యాంకింగ్ చట్టం ఉదారవైఖరిని ప్రదర్శించాలని స్వామి వెంకటాచలం చెట్టిగారు సూచించారు.

ఆర్థికసభ్యుడు ప్రతిపాదించిన బిల్లు చిన్న చిన్న బ్యాంకుల పాలిటికి పోలీసు జబర్దస్తీగా కనిపిస్తున్నదనీ, బ్యాంకులు దేశీయ పరిశ్రమల అభివృద్ధికి సహాయపడాలనీ, అసలు బ్యాంకులన్నిటికీ జాతీయంచేయడం అవసరమనీకూడా వెంకటాచలం చెట్టిగారు అన్నారు.

భీమాకంపెనీల మాదిరిగానే, బ్యాంకులనుకూడా ప్రజలపరంచేసి సామాజికవాద పద్ధతులపై నిర్మించాలని ఆచార్య రంగాగారు ప్రసంగించారు. బ్యాంకులు ఒక్క డిపాజిట్లు పుచ్చుకునే సంస్థలుగామాత్రమే వుంటే సరిపోదనీ, దేశ ఆర్థిక పారిశ్రామికాభివృద్ధికి సహాయపడాలనీ, ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు జాయంటుస్టాకు కంపెనీల అభివృద్ధిని నిరోధిస్తుందనీకూడా రంగాగారు విమర్శించారు.

ఆర్థికసభ్యుడు చర్చకు సమాధానమిస్తూ, భారతదేశంలోని బ్యాంకులను జాతీయం చేయడానికి ఉపయుక్తమైన బిల్లును తాను ప్రతిపాదించడం సంభవం కాదని తెలియజేశాడు.

మిత్రరాజ్య ఆహార వ్యవహార సంస్థ

వివిధ మిత్రరాజ్యాల సభ్యత్వంతో శాశ్వత ఆహార వ్యవసాయసంస్థ నిర్మాణం అవసరమనే తీర్మానానికి జె. డి. టైసన్ (ప్రభుత్వ కార్యదర్శి) అంగీకరించాడు

1943 లో వర్జీనియాలోని హాట్‌స్ప్రింగ్సులో జరిగిన మిత్రరాజ్య ప్రతినిధుల సమావేశం ఫలితంగా సంస్థ ఏర్పడిందనీ, ఇది ఆహార, వ్యవసాయ సమస్యలను గురించి ఆలోచిస్తుందనీ వీరు అన్నారు.

భారతదేశం కూడా హాట్‌స్ప్రింగ్సు సమావేశంలో పాల్గొన్నది. ఈ సంస్థ నిర్మాణ విధానాన్ని 45 ప్రభుత్వాలు ఆమోదించినవి. ప్రపంచప్రజలకు పుష్టికరమైన ఆహారాన్ని ఇవ్వడానికి, ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఫలసాయాలు యెక్కువగా ఉత్పత్తి అయే పద్ధతినీ, సవ్యంగా పంపిణీ అయే పద్ధతినీ ఈ సంస్థ ఆలోచిస్తుందట. భారతదేశం ఈ సంస్థకు సాలీనా అయే 25 లక్షల డాలర్ల ఖర్చులో 4½% దాదాపు 3 లక్షల రూపాయలు ఇవ్వవలసి వుంటుంది.

ఈ సంస్థ విధులను భారతదేశానికి సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వమే నిర్వహించాలని నియోగిగారు, ఈ సంస్థ వ్యవసాయదార్ల క్షేమానికి కూడా పాటుపడాలని ఆచార్యరంగాగారు రెండు సవరణలను ప్రతిపాదించారు.

బొగ్గుపాగవల్ల మరణం

హిందుపూరులో విషాద సంఘటనం

హిందూపురం, నవంబరు 20: మొన్న రాత్రి పళ్ళట్టిక్ అనే రైల్వే జమాదారు 9 గం భోజనము చేసి డ్యూటీకిపోయెను. తిరిగి మరునాడు దయము 7 గం ఇంటికి వచ్చెను అప్పటికింకను ఇంటి తలుపు తెరవలేదు యెంతసేపు పిలిచినాయెవరు పలుకక పోవుటచేత బలవంతముగ తలుపునులగొట్టి లోపలికివెళ్లి చూడగా, తనభార్య అత్తగారు, 8 పిల్లలు కుమారైకళేబరములవలె పడియుండిరి. అతను వెంటనే అధికారులకు తెలియజేసెను.

ఆనాటిరాత్రి ఫళ్ళట్టిక్ ఇటీవలే పెళ్లిచేసుకొనువాత, చలిగానున్నదని, ఇంటిలోనివారు తలుపుల్ని మూసివేసి, లోపల చీకటిగల బాగాపోవుటకుగాను రైలు బొగ్గు పోగుచేసిరట ఆ పొగ పీల్చుటవల్ల అందరు పడిపోయి: కొంత ఉపశమనము చెసిన పిమ్మట ఫళ్ళట్టిక్ భార్యమాత్రము బ్రతికినది. అత్తగారుమరణించెనని పోయిరి.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 21:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దంగుంటు) గ్రాన్లరకం డుపిన్‌పప్పు డిటో ఆఫీసు వెల 62-4-0 62-8-0 వేరు సెనగ నూనె (ఇంగ్లీసు కాండి 500 పౌను గంటి) 1 కి వెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్ టాక్సుతో నహా 162-0-0 పెంకాయ నూనె 38 పౌను గల డబ్బా 1 కి 19-8-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0. 105-0-0: అముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీసు కాండి 500 పౌనులుగంటి 11 వ రకం 178-0-0

చక్కెర: కాన్పూరు 51-0-9 52-0-9 బంగారు, పెండి: నవరసు 1 కి (చిల్లరధర) 45-12-0 పెట్లాబంగారు తుంం 65-12-0. పీనుపెండి తుంము 100 కి (రెడి) 121-8-0 తుంం పెండి 1 కి 1-4-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు రూపాదిమార్కెటు

న్యూయార్కు, నవంబరు 20

న్యూయార్కు రూపాది: డిశెంబరు 21.60 21.60 జనవరి 21.58 / 21.58 మార్చి 21.70 / 21.70 మే 21.72 / 21.72 జూలై 21.55 / 21.55 అక్టోబరు 20.84 / 20.87 డిసంబరు 20.74 / 20.79 జనవరి 20.69 / 20.69 మార్చి 20.65 / 20.69.

మిడ్లింగ్ హోజరు	22.07
డిశెంబరు (గరిష్టధర)	21.54
(కనిష్టధర)	21.60

డిసంబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.62
నేటి ముగింపు వెం	21.60

నవంబరు 21 : బొంబాయి ధరలు:

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా హోజరు మార్చి	415-4	416-4-0
.. మే	419-4	419-8
పెండి హోజరు	120 2	120 0
..పెటిల్మెంటుబడువాడా	119-4	119-0
బంగారు హోజరు	65-4	64-14
..పెటిల్మెంటుబడువాడా	64-14	64-8
నవరసు	45-4	45 8

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లి, బొంబాయి 15

నేల్సుడిపో : 158 బి. బ్రాడ్వే, జి. టి. మదరాసు.

ఇండియా ప్రభుత్వపు బహుమతీ పత్రాలు గురించి

మీప్రశ్నలకు జబాబు లివిగో

"అవి ఎంత ఖరీదు అవును?" రెండు రకాలు ఉన్నవి. రూ. 10, రూ. 100 న్ను.

"వాటిని ఎక్కడ కొనగలము?" ఇండియాలోని రిజర్వు బ్యాంకు ఆఫీసు లన్నిటిలోను, ఇంపీరియలు బ్యాంకు ఆఫీసులన్నిటిలోను, బ్రిటిష్ ఇండియాలోని ప్రభుత్వ ట్రెజరీలలోను, ఇండియా ప్రభుత్వం వారి ట్రెజరీ వ్యాపారం చేస్తూ ఉన్న ఇండియన్ సంస్థానాలలోని ట్రెజరీలోను ఈ బహుమతీపత్రాలు కొనవచ్చును.

"బహుమతులు ఎంతెంత?" లక్షవిభాగాలు లెక్కపరచ చొప్పున బహుమతు లిస్తారు. చీట్లు తీసే 100 రూపాయిల పత్రాల పరసకు బహుమతులు:— మొదటి బహుమానం రూ. 50,000. రెండవ బహుమానం ఒక్కొకటి రూ. 20,000 చొప్పున రెండు బహుమతులు. 3-వ బహుమానం ఒక్కొకటి 5000 చొప్పున రెండు బహుమతులు. ఒక్కొకమారు చీట్లు తీసేటప్పుడు దీని మొత్తం బహుమతుల విలువ 1 లక్షరూపాయిలు. 10 రూపాయిల పత్రాలపై బహుమతులు: మొదటి బహుమానం రూ 2,500. రెండవ బహుమానం 1,250 రూ. చొప్పున రెండు బహుమతులు; మూడవ బహుమానం ఒక్కొకటి 500 రూపాయిల చొప్పున 5 బహుమతులు; నాల్గవ బహుమానం 250 రూపాయిల చొప్పున పది బహుమతులు, మొత్తం ఒక్కొక వరసకు బహుమానాల ధనం 10 వేలు.

"ఒక పత్రానికి ఒక బహుమానం వచ్చిందంటే, అన్నిటి చీట్లు తీసే తక్కిన సార్లు దీనిని మరి కలపరనుకొంటాను?" అలాక్కాదు. బహుమతిని సంపాదించిన దయినా కాకపోయినా ప్రతీ పత్రమూ 1949 జనవరి 15 వరకూ చీట్లు తీసినప్పుడల్లా చేర్చబడును. అందువల్ల, మీరు అదృష్టవంతులైతే ఒకే పత్రంతో మీరు అనేక బహుమతులు పొందనూ వచ్చును.

"ఈ బహుమతులపై పన్నులుండునా?" లేదు. వీటిపై రాబడిపన్ను లేదు, సూపర్ టాక్సు లేదు, అధిక లాభాల పన్ను లేదు, కార్పొరేషన్ పన్ను లేదు.

"బహుమతుల మొత్తాలు ఎక్కడ ఇస్తారు?" రెండో ప్రశ్నకు జబాబు గమనించారు కదా. పైన తెల్పిన ఆఫీసులన్నిటిలోను సబ్ ట్రెజరీలలోను కూడా బహుమతి ధనం ఇస్తారు.

"బహుమతీ పత్రాల పెట్టుబడి ధనం తిరిగి వస్తుందా?" ఔను. 1949 జనవరి 15వ తేదీన గాని, తర్వాతగాని పూర్తిగా మీ సొమ్ము మీకు వాపసు ఇవ్వబడును. అంటే, మీ సొమ్ముకు ఎట్టి ఫర్వాలేక భద్రత గలదు. ఒకటో ఎక్కువో పెద్ద రొక్కపు బహుమతులుకూడా సంపాదించే అవకాశమున్ను కలదు.

ఇండియా ప్రభుత్వపు బహుమతీ పత్రాలు గురించి

ఇండియా ప్రభుత్వపు ఆర్థిక శాఖవారి ప్రకటన.

AAA 965 TG.

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras